విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 14, జూలై 2023

ఉపాధి కూలీలను అన్ని విధాల ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టవంతంగా అమలు చేయాలని, కూలీలకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని, ఉపాధి హామీకి నిధులు పెంచాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ ఉరవకొండ తాలూకా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం ఉరవకొండ నియోజకవర్గం ఉండబండ గ్రామంలో ఉపాధి కూలీలు వద్దకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని, దానిలో భాగమే బడ్జెట్‌లో నిధులు కోత కోశారని పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, టెంట్లు వంటి కనీస సదు పాయాలు కల్పించడం లేదని అన్నారు. ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా కేంద్రం పేదల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కార్పొరేట్లకు రూ.లక్షల కోట్ల రూపాయలు సబ్సిడీకి అందిస్తున్నారని పేదలకు మాత్రం మొండి చేయి చూపుతున్నారని విమర్శించారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. పని చేసిన కూలీలకు తక్షణమే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పనిచేసే కూలీలకు పలుగు, పారా, తట్టా, తాగునీటికి డబ్బులు చెల్లించాలని, మెడికల్ కిట్టు, పే స్లిప్పులు మంజూరు చేయాలని, పని చేసే ప్రతి గ్రూపునకు పనిముట్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో రెండు లక్షల కోట్ల నిధులు కేటాయించాలని కూలీలకు పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని పని దినాలు పెంచాలని తదితర అనేక డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించబోతున్నామన్నారు. అందులో భాగంగా ఆగస్టు చివరి వారంలో అనంతపురం జిల్లా తాడిపత్రిలో వ్యవసాయ కార్మిక సంఘం 23 వ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలలో అనేక తీర్మానాలు చేసి కూలీలు పక్షాన పోరాటాలుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, ఉరవకొండ కార్యదర్శి తలారి మల్లికార్జున, మహిళా సంఘం నాయకురాలు వన్నూరమ్మ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలను సబ్సిడీతో ఇవ్వాలి

విశాలాంధ్ర - కూడేరు : రైతులకు మంజూరు చేసే చిరుధాన్యాలను పూర్తి సబ్సిడీతో ఇవ్వాలని గురువారం కూడేరు మండల కేంద్రంలోని సీపీఐ కార్యా లయం లో సీపీఐ ఏపీ రైతు సం ఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహిం చారు. ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కురుగుంట మనోహర్, సీపీఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, మండల నాయకులు రమణ మాట్లాడు తు రైతులకు మంజూరు చేసే చిరుధాన్యలను తక్షణం పూర్తిస్థాయిలో సబ్సిడీతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని పటాలకు భీమాను వర్తింపజేసి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు చెల్లించిన అగ్రికల్చర్ కనెక్షన్ల సర్వీసులను తక్ష ణం మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఆర్‌బికేలో విత్తనాలు, ఎరువులను, పురుగు మందులు సబ్సిడీతో రైతులకు మంజూరు చేయాల న్నారు. కూడేరు మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. రైతులను ఆదుకునే విధం గా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవా లని, లేని పక్షంలో భవిష్యత్తులో రైతులను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల నాయకులు నారాయణప్ప, మల్ల రాయుడు, వెంకటేష్, పీరా,భీమన్న పాల్గొన్నారు.

ఎన్‌సిసి క్యాడెట్స్‌కి ఎంపికైన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్‌లో ఎన్‌సిసికి నలుగురు క్యాడెట్స్ సర్వీస్ సెలక్షన్ బోర్డు ఇంటర్వ్యూలలో ఉతీర్ణులు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ ఇంటర్వ్యూలు తిరుపతిలోని ఎన్ సిసిహెడ్ కోటర్స్‌లో గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ యోగేష్ దుంగ్రకోటి ఆధ్వర్యంలో శిక్షణ తీసుకోమన్నారు. పీ. కార్తీక్, ఎస్. లోకేష్, ఏం.ఎస్ వసుంధర, ఏం. లోహిత రెడ్డి లు ఉన్నట్లు, ఏపీలో 4 క్యాడెట్స్ మిట్స్ కళాశాల నుంచి ఎంపిక అవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఎంపిక అయిన క్యాడెట్స్ ను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, యెన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్ అభినందనలు తెలిపారు.

ఈఈఈ విభాగధిపతిగా రామశేఖరరెడ్డి

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : జెఎన్టియుఏ ఇంజనీరింగ్ కళాశాల లోని(అనంతపురం) ఈఈఈ విభాగధిపతిగా యం.రామ శేఖర రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్, రెక్టర్ ఆచార్యవిజయ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ నాకు ఇచ్చిన బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వహించి విశ్వవిద్యాల కీర్తిని ఇనుమడింప చేస్తానని అన్నారు. రిజిస్ట్రార్ విభాగ అధిపతికి, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ అరుణ క్రాంతి, డైరెక్టర్లు, బోధన, బోధనతరసిబ్బంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులుఅభినందనలు తెలిపారు.

ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర-రాప్తాదు : కళాశాల స్థాయి నుంచి విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలని ఎస్వీఐటీ సీఈఓ ఆనంద్‌కుమార్ సూచించారు. మండలంలోని హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో ఈ-మ్యాగజైన్ ను ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ అంశాలపై ఈ మ్యాగజైన్ పై ఆర్టికల్స్ రాశారు. కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ, ఛైర్మన్ బీవీ కృష్ణారెడ్డి,వైస్‌ఛైర్మన్ రవీంద్రరెడ్డి,ప్రిన్సిపాల్ సూర్యశేఖరరెడ్డి, మ్యాగజైన్ ఎడిటర్ డాక్టర్ ఎం.విజయ భాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాలువ తవ్వేందుకు రూ.8కోట్ల నిధులా..?

విశాలాంధ్ర - రాప్తాదు : మండలంలోని ఎం.బండమీదపల్లి చెరువు కు నీళ్లు ఇచ్చేందుకు తవ్విన రెండు కిలో మీటర్ల కాలువకు రూ.8కోట్లు వెచ్చించారంటే టీడీపీ నాయకులు తమ జేబుల్లోకి ఎంత వేసుకు న్నారో అర్థమవుతోందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విమర్శించారు. గురువారం ఎం. బండమీదపల్లి గ్రామంలో ఎంపీడీఓ సాల్మన్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు జడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. ముందుగా రూ. 40 లక్షల వెచ్చించి నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి వారికి అవసరమైన వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేస్తున్నామన్నారు. గ్రామ వాలంటీర్లు ప్రజల గడప వద్దకే వచ్చి ఎలాంటి సర్వీస్ ఛార్జీ లేకుండా వారికి అవసరమైన సర్టిఫికెట్లను మంజూరు చేసేందుకు సర్వే చేశారన్నారు. స్వచ్ఛందంగా సేవ చేస్తున్న గ్రామ వాలంటీర్లను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ అర్థరహిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. టిడిపి నేతలు చేసిన అభివృద్ధి చెప్పుకునేందుకు లేక ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రోడ్ల వెంబడి తిరుగుతున్నారని విమర్శించారు. ఎం. బండమీదపల్లి చెరువుకు నీళ్ల ఇచ్చేందుకు రూ.2కోట్లు అయ్యే పనికి రూ.8 కోట్లు ఖర్చుపెట్టి నిధులను అక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు. రాప్తాదు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చిన ఘనత వైసీపీకి దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమ ంలో నోడల్ ఆఫీసర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసిల్దార్ లక్ష్మీనరసింహ, జెడ్పీటీసీ పసుపుల హేమావతి, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, సర్పంచ్ ఆర్.ఉమాదేవి, కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, ఎస్సీ, బీసీ సెల్ కన్వీనర్లు నారాయణస్వామి, మరూరు ఆది, నాయకులు సుబ్బారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, డీలర్లు నాగరాజు, రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అరుణ్, ఇతర మండలాధికారులు పాల్గొన్నారు.

మాజీ స్టోర్ డీలర్ మృతి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల పరిధిలోని జాజరకల్లు గ్రామంలో ఉన్న మాజీ స్టోర్‌డీలర్ హనుమంతరెడ్డి (70) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందినట్లు సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మృతుడు గ్రామంలో పెద్ద దిక్కుగా ఉంటూ ఏ కార్యక్రమాలనైనా ముందుండి జరిపించే వాడని, ఆయన లేని లోటు గ్రామస్థులకు బాధాకరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం మృతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి సర్పంచ్, గ్రామస్థులు ఘనంగా నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలను కూలగొడుదాం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : పేదల పట్ల అనుకూల నిర్ణయాలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమైన కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలను కూల కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపునిచ్చారు. గురువారం కుందుర్పి మండలం తూముకుంట గ్రామంలో సీపీఐ కార్యాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మండల కార్యదర్శి శివలింగప్ప, గ్రామ కార్యదర్శి నాగరాజులు అధ్యక్షత వహించారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు సంజీవప్ప, తాలూకా కార్యదర్శి గోపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పని లేక వలస వెళుతున్న వారిని అడ్డుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా పథకాలు దేనికని ప్రశ్నించారు. దొంగల అధిపతిగా మోడీ, అపద్దాల అధిపతిగా జగన్ చరిత్ర లో నిలిచిపోతారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సాంకేతిక రంగాలను కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టిన మోడీ, జగన్ ప్రభుత్వాలను ఇంటికి పంపాలన్నారు. ఉపాధి పథకం తీసుకురావడానికి కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు గుర్తు చేస్తూ భవిష్యత్తు పోరాటాలకు ప్రజల సిద్ధంగా ఉండాలన్నారు . శ్రీశైలం డ్యాం నుండి జీడిపల్లి రిజర్వాయర్కు నీటిని తీసుకురావడానికి కాలువలను వెడల్పు చేయాల్సి ఉందని బిటిపి డ్యాంకు హంద్రీనీవా ద్వారా నీళ్లు తీసుకురావడానికి నిధులు అరకొరగా కేటాయించాలని గుర్తు చేశారు రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని ఆరోపించారు దొంగల అధిపతిగా మోడీ కొనసాగుతున్నాడని ప్రశ్నిస్తే జైల్లో పెట్టించడానికి జగన్ ప్రభుత్వం వెలకాడబోదని ఇలాంటి వారిపై ప్రజలు దండయాత్ర చేయాలన్నారు. దేశంలో నోట్ల రద్దు చేయడం ద్వారా కోలుకోవాలని దెబ్బ పడింది అన్నారు. వ్యవసాయం, కార్మిక, ఉద్యోగ రంగాల్లో నష్టాలు చవిచూసారన్నారు. 140 కోట్ల జనాభా కలిగిన దేశంలో మతోన్మాదం, విభజించు పాలించు, కులాల విచ్ఛిన్నం ద్వారా అధికారంలోకి రావాలని బిజెపి భావజాలాన్ని ప్రజల్లో నింపడానికి విద్యా కాషాయీకరణ తీసుకు వస్తున్నారని మండిపడ్డారు. మణిపూర్ లో మారణకాండ జరుగుతున్న మోడీ దేశ విదేశాల కు వెళ్తున్నాడని, శాంతి నెలకొల్పాలే కానీ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారన్నారు. జగన్ హత్య రాజకీయాలకు, సిబిఐ కేసులకు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టారన్నారు. అమ్మా, చెల్లలను ఇక్కడి నుంచి తరిమికొట్టినవాడు రాష్ట్ర ప్రజలను ఏమి కాపాడుతాడని జగన్ ని ఉద్దేశించి ప్రశ్నించారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప గోపాల్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో హంద్రీనీవా పథకాన్ని పూర్తిచేసి 114 చెరువులకు నీరు ఇవ్వాల్సిన జగన్ అబద్ధపు మాటలు చెప్పి కాలయాపన చేస్తున్నాడన్నారు. కర్ణాటకలో అప్పర్ భద్ర, నవలి ప్రాజెక్టులను అక్రమంగా నిర్మిస్తున్న పట్టించుకోలేదని మండిపడ్డారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి గోపాల్, మహదేవ్ మాజీ ఎంపీపీ గిరిజ, రైతు సంఘం నాయకులు హరిదాసు, సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు బసవ రాజు, బొమ్మలింగ, ఓబులపతి, కే.గోపాల్, కర్ణాటక పావగడ తాలూకా సీపీఐ కార్యదర్శి రామకృష్ణ, ఆగులూరప్ప, అశ్వర్థ, కంబదూరు, బ్రహ్మ సముద్రం, కళ్యాణదుర్గం మండల కార్యదర్శులు తిరుపాల్, నాగరాజు నాయక్, ఆంజనేయులు , నంజప్ప తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సేవలు వేగవంతం

విశాలాంధ్ర - శెట్టూరు : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో గ్రామ,వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నామని గ్రామ సర్పంచ్ గౌరమ్మ, యుఆర్‌డి రఘురామారావు, డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలో చింతరపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హత ఉన్నా కూడా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి ఈ సురక్ష క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఈ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆదాయం, కులం, పుట్టినతేదీ ధ్రువపత్రాలు, కొత్త రేషన్ కార్డులు, సీసీఆర్సీ కార్డులు, ఆధార్ కు బ్యాంక్ లింకేజీ, ఆధార్ కార్డుల్లో మార్పులు వంటి సేవలు అందిస్తారన్నారు. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందని వారుంటే వారిని వాలంటీర్లు గుర్తించి సమస్య పరిష్కారానికి కావల్సిన పత్రాలు సేకరిస్తారని, ఈ దరఖాస్తులను సచివాలయానికి తీసుకెళ్లి వాటిని అక్కడ సమర్పించి, టోకెన్ నంబర్, సర్వీస్ రిక్వెస్ట్ నంబరు తీసుకుని వాటిని తిరిగి ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తారన్నారు.పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి, మంజునాథ్, వీఆర్వో తిప్పేస్వామి, డిజిటల్ అసిస్టెంట్‌నాగరాజ్,గాయత్రి,సచివాల సిబ్బంది సత్యనారాయణ, ఎర్రి స్వామి, వీరాంజనేయులు శ్రీలక్ష్మి, మంజులమ్మ, జేసీఎస్ కన్వీయర్ తిమ్మరాజు, మాజీ సర్పంచ్ బాబురావు, మీసేవ బాబు, ఆంజనేయులు, గౌరయ్య గోవిందు గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలో వున్నా 25 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాల డాక్టర్స్‌కు డేటా ఎంట్రీ ఆపేరేటర్స్‌కు వైద్య ఆరోగ్య శాఖలో అమలు జరుగుతున్నా వివిధ వైద్య సేవలలో. ముఖ్యమైన వ్యాధినిరోధక టీకాలుకు సంబంధించి "యూ -విన్ పోర్టల్ "ఆన్లైన్ ద్వారా గర్భిణీ స్త్రీ లకు, శిశువులకు వేయు విధానం అములుకు సంబంధించి భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగింది. ఆ విధానం గూర్చి శిక్షణ కార్యక్రమం గురువారం సమావేశ భవనం లో జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ .యుగంధర్ మాట్లాడుతు వ్యాధినిరోధక టీకాలు యూ-విన్ పోర్టల్ ఆన్లైన్ ద్వారా వేయడంవల్ల లబ్ధిదారులు ఎప్పుడు ఏ వాక్సిన్ వేయించుకొన్నది ఇంకా ఏవాక్సిన్ ఎప్పుడు వేయించు కోవాలి అని తెలుసుకోవడానికి వీలుంటుంది అన్నారు. దేశంలో ఎక్కడైనా వాక్సిన్ వేసుకొనే వెసులుబాటుతో పాటు వాక్సిన్ వృధా కాకుండా ఉంటుందని పేర్కొ న్నారు. వ్యాధి నిరోధక టీకాలు వేసుకొన్న సిర్టిఫికెట్ తీసుకోవడానికి సులబంగా ఉంటుందని తెలిపారు. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ మనోజ్ ,డాక్టర్ మహేంద్రనాథ్ డాక్టర్ శ్రీహర్ష, స్టాటిస్టికల్ అధికారి మారుతి ప్రసాద్ ,ప్రోగ్రాం మేనేజర్ కిషోర్ ,మొదలగు వారు పాల్గొన్నరు.

పట్టణ ప్రజలకు త్రాగు నీటిని అందించండి

విశాలాంధ్ర - గుత్తి : పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, మండల కార్యదర్శి రాందాస్ మాట్లాడుతూ గుత్తి పట్టణంలో 50వేల జనాభా ఉన్నరు. వీరికి ప్రతి రోజు 4.58 మిల్లీ లీటర్ల నీరు కావాలి కానీ మున్సిపాలిటీ వారు కేవలం 2-5 మిల్లీ లీటర్ల నీరు ఈ స్తూతున్నారు. నీరు లేక ప్రజలు హాలో లక్ష్మణ అంటున్నారు. అదేవిధంగా గుత్తి చెరువులో నీరు నిలవడానికి అవకాశాలు ఉన్న అందులో మురికి నీరు చేరడం వల్ల ఆంధ్రీనివా నీరు వచ్చి కలుషితమవుతున్నాయి తాగడానికి నిరుపయోగం అవుతున్నాయి. చెరువులో నీరు ప్రజలకు ఉపయోగపడేటట్టుగా మరమ్మత్తులు చేయాలి. మున్సిపాలిటీ, పంచాయతీ పరిధిలో కేవలం ఎనిమిది నీళ్ల ట్యాంకులు మాత్రం ఉన్నాయి. వీటి ద్వారా కూడా బడా బాబులు ఇండ్లకు చేరడమే సరిపోతాయి. అర్డబ్ల్యూఎస్ కింద 16గంటలు పంపింగ్ చేస్తే గుత్తి పట్టణ ప్రజలకు త్రాగు నీరు ఇచ్చే అవకాశం ఉంది. కానీ కేవలం 10 గంటలు పంపింగ్ కూడా జరగడం లేదు అని మునిసిపల్ అధికారులు చెపుతున్నారు . నీరు ఇవ్వకపోయినా నీటి పన్ను వసూలు చేయడం సిగ్గు చేటు, ఈ విషయాల పైన సీపీఐ ఆధ్వర్యంలో గతంలో రౌండ్ టేబుల్ సమావేశం, మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఫలితంగా ఒక నెలలో తాగునీటి పరిస్థితి సమస్యను పరిష్కరిస్తామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు. కానీ నేటికీ సమస్య పరిష్కారం కాలేదు అందుకనీ గురు వారం సీపీఐ ఆధ్వర్యంలో ప్రెస్మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. తొందరులో విపక్ష పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున గుత్తి పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించబోతున్నామని మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పి. రామాంజనేయులు యాదవు సీపీఐ గుత్తి నాయకులు రాజు, మాబు,వెంకట్ రాముడు ,నరసింహయ్య, మహిళా సమైక్య మండల కార్యదర్శి మహమ్మద బీ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో భూమిపూజ

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని పిన్నేపల్లి రోడ్డు సమీపంలో గృహ లబ్ధిదారులకు మంజూరు అయిన ఇళ్ల స్థలాలు జగనన్న కాలనీలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, బొంబాయి రమేష్ నాయుడు చేతుల మీదుగా గురువారం భూమి పూజ చేసి గృహ నిర్మాణల పనులను ప్రారంభించారు. జిల్లా హౌసింగ్ ఉన్నత అధికారులు పీడీ కేశవ నాయుడు, డిఈశేషవలి, మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన 1.5 సెంట్ స్థలంలో లబ్ధిదారులు ఇళ్ళు కట్టుకొనుటకు ప్రభుత్వం ద్వారా 1,80,000/- రూపాయలు విడతల వారిగా నేరుగా లబ్ధిదారుని అకౌంట్ కి చేరుతుందని. ఎవరైన ఇళ్ళు కట్టుకొని లేని పరిస్థితుల్లో వున్నా వారు ప్రతి గృహ నిర్మాణానికి మస్టర్ కింద 30000/- రూపాయలు డ్వాక్రా గ్రూప్ ద్వారా లేదా సొంత నిధుల ద్వారా కాంట్రాక్టు దారునికి మొత్తం 65000/- రూపాయలు చెల్లిస్తే 17ౌ16 కొలతలతో ఇంటికి పెయింట్ వాకిలి డోర్స్ బిగించి తాళం చేతికి ఇస్తారని తెలిపారు.అదేవిధంగా కాలనీ లలో బోర్ వేయించి మోటార్ ఆన్ చేసి బోర్ నీరు విడుదల చేసి గృహ లబ్ధిదారులకు నీటి సదుపాయం అందించారు. ఎంపీడీఓ నారాయణస్వామి, ఈఓఆర్‌డి వెంకటేశ్వర్లు,హౌసింగ్ ఏఈ ప్రశాంత్ ఇంజనీర్ అసిస్టెంట్లు రమేష్, శేషు ఫెమినా, గురుమూర్తి, మండల నాయకులు మాజీ జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు,సర్పంచ్ పందు అనురాధ, ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, గొద్దుమర్రిరామమోహన్, వార్డుమెంబెర్స్ గుంత తిరుపతి,మేకల రామచంద్ర, బాల పెద్దయ్య,పేరం పరమేశ్వర రెడ్డి, ఉప్పలపాడు బాలగంగయ్య, గంగిరెడ్డి, బాల హిమ సాగర్, రథ సారథి దూద్ వలి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వివాహాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఆగస్టు 19న ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఉచిత సామూహిక వివాహాలను జరిపించనున్నట్లు పైలా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య,ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి తెలిపారు.సంబంధించిన కరపత్రాలను గురువారం ఉరవకొండలో స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.మాట్లాడుతూ పేద, సామాన్య మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఆగస్టు 19న ఉదయం 5.55 నుంచి 8.55 గంటల్లోపు పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరిగే ఉచిత సామూహిక వివాహాల వేడుకలో పాల్గొనే వధూవరులకు నూతనవస్త్రాలు,తాళిబొట్టు,మెట్టెలు ఇస్తామన్నారు. వివాహానికి వచ్చే వారందరికీ టిఫిన్, భోజన సౌకర్యం ఉంటుంద`న్నారు.రైస్ కుక్కర్ కూడా ఉచితంగా అందిస్తామన్నారు. పూర్తి వివరాలకు 7569981330, 9553871476ఫోన్‌నెంబర్లనుసంప్రదించాలని కోరారు.

నిరుద్యోగుల ఆకాంక్షలను సీఎం నీరుగార్చారు

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనుకున్న నిరుద్యోగుల ఆకాంక్షలను నీరుగార్చాన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం నిరుద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనందుకు నిరసనగా అనంతపురం జిల్లా గ్రంథాలయం నుండి సప్తగిరి సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.ఆయన మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ప్రకారం నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగులఅర్హతను కోల్పోయేలా కాలయాపన చేస్తూ ఉన్నారు అన్నారు.ఇచ్చినమాటన మరిచి. .నిరుద్యోగుల సమస్యలను వినడానికి యువభేరీల కార్యక్రమాలను చేపట్టారు.నేడుసమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని అన్నారు.

న్యాయం జరిగేంత వరకు మా పోరాటం ఆగదు

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటానని నమ్మబలికి ఓట్లు దండుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు వారిపట్ల నిర్లక్ష్య ధోరణి కనబరుస్తున్నాడని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు నారయణ స్వామి విమర్శించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్‌లో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నారాయణప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నారయణ స్వామి తోపాటు అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధేశ్వర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నారయణ స్వామి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని మాట ఇచ్చిన సీఎం జగన్ మాట తప్పి మడమ తిప్పాడని మండిపడ్డారు.అగ్రీ గోల్డ్ బాధితులకు సీపీఐ అండగా ఉంటుందని వారికి న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధేశ్వర మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధిత కుటుంబాల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ కనబరుస్తోందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ఆగస్టు నెల మొదటి వారంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని బాదితులందరు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఆక్రమంలోనే ఆగస్టు 30 న చలో విజయవాడ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని బాదితులందరు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ, కుల్లాయప్ప, రఫీ, వాసుదేవ రావ్, మహబూబ్ బాష, కనేకల్ ఎర్రిస్వామి, సంజీవప్ప తదితరులు పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు నారాయణస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు, జిల్లా అధ్యక్షుడు ఈ. కుళాయి స్వామి పేర్కొన్నారు. గురువారం నగరంలోని నీలం సంజీవరెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న సరైన వసతులు, నాణ్యమైన ఆహారంలేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని తీసివేసి విద్యార్థులు ఆకలితో అలమటించేలా చేస్తున్నారన్నారు.డిగ్రీ నాలుగు సంవత్సరాలు చేయాలనుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు నిరసనగా ఈనెల 18న కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా మహా ధర్నాను చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, కార్యవర్గ సభ్యుడు ఉమామహేష్ ఆంజనేయులు, వెంకట నాయక్ వేణు, వంశీ, రాజేష్, చిరంజీవి, సుదీప్, అఖిల్ ,మహమ్మద్ పాల్గొన్నారు.

ఇటుకలపల్లి సిఐగా నరేంద్రరెడ్డి

విశాలాంధ్ర-రాప్తాదు : అనంతపురం రూరల్ మండలం ఇటుకలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టరుగా వై.నరేంద్రరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. కడప జిల్లా మైదుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి ఆయన ఇక్కడికి బదిలీ అయ్యారు. ప్రస్తుత సిఐ మోహన్ రిలీవ్ కావడంతో ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. ఎస్సైతోపాటు సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా రుక్మిణి పాండురంగ పల్లకి మహోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని ఉంతకల్లు, బొమ్మనహాళ్ గ్రామాల్లో రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలో గురువారం ఏకాదశి సందర్భంగా రుక్మిణి పాండురంగ స్వామి పల్లకి మహోత్సవం వైభవంగా జరిగింది. రుక్మిణి పాండురంగ స్వామికి ఉదయాన్నే సుప్రభాత సేవ, పంచామృతభిషేకం,ఆకుపూజ, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం రుక్మిణి పాండురంగ స్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వ హించి వీధుల గుండా పల్లకి మహోత్సవం వైభవంగా జరిగింది. మద్యం ప్రియులు మద్యం మానేందుకు మాలాధారణకు ఎగబడ్డారు. ఆలయ ధర్మకర్తహనుమంతురెడ్డి,వెంకటరెడ్డి,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 14, జూలై 2023

విద్యార్థి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఏలూరు జిల్లా పులి రామన్న గూడెంలో గిరిజన సంక్షేమ హాస్టల్లో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థి అఖిల్ రెడ్డి హత్యకు కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు శివ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ బాలుర హాస్టల్ యందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అఖిల్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో నిరసనను తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెద్దపీట వేస్తానని చెప్పి కనీసం విద్యార్థుల కనీస రక్షణ కల్పించే విధంగా లేకపోవడం దుర్మార్గమైన చర్య అని వారు తెలిపారు. మున్ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.నాయకులు యాసీన్,మురళి, ఎస్సీ హాస్టల్ అధ్యక్ష,కార్యదర్శులు.జైపాల్,విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు. సురేష్, దినేష్,సునీల్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉత్తీర్ణత సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర-పరిగి : ఆంధ్రప్రదేశ్ గురుకుల ప్రతిభ పాఠశాల కొడిగెనహళ్లిలో 2021-2023 ఎన్‌సిసిసి ఆర్మీ విభాగం లో ఇటీవల నిర్వహించిన 'ఏ' సర్టిఫికెట్ పరీక్షలో 46మంది విద్యార్థులు పాల్గొని ఏ గ్రేడులో 37మంది, బి గ్రేడ్‌లో 9మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాది ంచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ బాబు తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులు, వీరికి తరఫున ఎన్. సి. సి అధికారి అరుణ్ కుమార్‌లను పాఠశాల సిబ్బంది ప్రశంసించారు. ప్రత్యేకించి 6(ఏ) బెటాలియన్ అధికారులకు పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కియా మోటార్స్ 10లక్షల కార్లు ఉత్పత్తి సంబరాలు

విశాలాంధ్ర - పెనుకొండ : మండలంలోని ఎర్రమంచి వద్దనున్న 'కియా మోటార్స్' కంపెనీ గత నాలుగేళ్లలో 10లక్షల కార్ల ఉత్పత్తిని పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర పరిశ్ర మలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడి, వాణిజ్యం, చేనేత, వస్త్రాలు శాఖ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వము సులభతరమైనటువంటి మార్గాలను అన్వేషించి పరిశ్రమలు పెట్టడానికి పెట్టుబడులు పెట్టడానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిశ్రమలు రాష్ట్రంలో ఏర్పాటు చేసి నిరు ద్యోగ సమస్యను పరిష్కరించడానికి, పారిశ్రామిక ఉత్పత్తులు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వము సుముఖంగా ఉందని వారు తెలిపారు. కియా మోటార్స్ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాలు పేదలకు వరాలు

విశాలాంధ్ర-ధర్మవరం: జగనన్న సురక్ష కార్యక్రమాలు పేద ప్రజలకు వరంలాగా మారాయని, పేదలందరికీ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పూర్తి దశలో అమలు కావడం ఎంతో సంతోషదాయకమని మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న లు పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్ వీధిలోని కోట వార్డు ప్రజలకు మార్కండేయ టెంపుల్ యందు, యాదవ్ వీధి బ్రాహ్మణ వీధిలో గల ప్రజలకు కోటా స్కూలులో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, వాడు కౌన్సిలర్లు తీర్థాల స్వర్ణలత షకీలా చేతుల మీదుగా 1,993 సర్టిఫికెట్లను అర్హులైన వారికి పంపిణీ చేశారు. తదుపరి 2 కేంద్రాల ద్వారా1,993 అర్జీలను రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చుటలో ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని, ఇప్పటికే ప్రజలు జగనన్న వెంట ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో తిరిగి రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవలసిన బాధ్యత అందరిమీద ఉందని తెలిపారు.మున్సిపల్ మేనేజర్ ఆనంద్, టి పిఆర్ఓ. సుబ్బరాయుడు, వైయస్సార్సీపి నాయకులు తీర్థాలరమణ,సుభాన్‌భాష,సిఓ. గంగరత్నమ్మ, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాల మీద శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గురువారం నుంచి 3రోజులపాటు జీవన నైపుణ్యాల మీద పీఈటీలకు శిక్షణ కార్యక్రమాన్ని ఎస్ సి ఈ ఆర్ టీ మరియు మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నటువంటి పీఈటీలకు, ఉపాధ్యాయులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ పాల్గొని సూచనలను చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి శిక్షణ ఇచ్చుటకు రాష్ట్ర పర్యవేక్షకులు మేఘన పాల్గొని మెలుకువలు నేర్పించారు. కార్యక్రమం ప్రారంభానికి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రంగస్వామి మరియు ఎంఈఓలు, చంద్రశేఖర్,సుధాకర్, పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వచ్ఛంద సంస్థ కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా వారు జీవన నైపుణ్యాల మీద ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని, వీటి మీద మరల పిల్లలకు బోధించడానికి సులభతరం అవుతుందని కోరారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - ఆగళి : వ్యాపారస్థులు దుకాణల్లో తూకాలు చేసే వెయింగ్ మిషన్‌లు లీటర్లు కొలిచే పరికరాలను ఆంధ్రలోనే కొనుగోలు చేయాలని లీగల్ మెట్రోలజీ ఇన్స్పెక్టర్ జి.శివశంకర్ వ్యాపారులకు సూచించారు. స్థానిక కన్యాకాపరమేశ్వరి దేవాలయంలో రెండు రోజుల పాటు హిందూపురం మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో తూనికలు కొలతల క్యాంప్‌ను నిర్వహించారు. మండల వ్యాప్తంగా దాదాపు 200దుకాణలకు సంబందించిన తూనికలు కొలతలకు ముద్రలు వేశారు.సంవత్సరానికి ఒకసారి తూనికలు కొలతలు పరిశీలించి వాటిని సరిచేసి ముద్రలు వేసారు. తూకాల్లో మోసాలకు పాల్పడితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇంకా ముద్రలు వేయించుకొని వారుంటే వెంటనే అధికారులను సంప్రదించి ముద్రలు వేయించుకోవాలని అయన తెలిపారు. తమ తనిఖీ లో ముద్రలు లేకుండా తూనికలు కొలతలను వాడితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నల్లచెరువు : నల్లచెరువు మండలం తెరన్నగారిపల్లికి చెందిన కె.వెంకటశివారెడ్డి(85)పెద్దకర్మ కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి. సిద్దా రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, డైరెక్టర్ ఆదిమూర్తి, వైఎస్‌ఆర్సిపి నాయకులు మాధవరెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, యనమల హరినాథ్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సిద్ధారెడ్డి, శివశంకర్ రెడ్డి, నరేంద్ర, ప్రభాకర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్‌మెన్ పై వ్యక్తి దాడి

విశాలాంధ్ర-చిలమత్తూరు : మండలం కేంద్రంలో వద్దే చెన్నంపల్లి సమీపంలో వాటర్ మెన్ గుడిబండప్ప పై అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వాటర్ వదలలేదని కట్టితో తలపై దాడి చేశాడు. ఆయన రక్త గాయాలతో స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేశాడు. రక్త గాయాలతో ఇబ్బంది పడుతున్న వాటర్ మిన్ను వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీనివాసులు తెలిపారు.

మున్సిపల్ వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు గురువారం ప్రిసైడింగ్ ఆఫీసర్ తిప్పే నాయక్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నల ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్-1, మున్సిపల్ వైస్ చైర్మన్‌బి2 యొక్క ప్రమాణ స్వీకారోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేముల జయరాం రెడ్డి(2 వ వార్డ్) కౌన్సిలర్ను,మూడో వార్డుకు చెందిన శంకర తేజేశ్వర్ ప్రతిపాదించగా, 14వ వార్డుకు చెందిన గజ్జల శివయ్య మున్సిపల్ వైస్ చైర్మన్‌బి1గా బలపరిచారు. తదుపరి ఎస్. శంషాద్ బేగం (38 వవార్డ్)ను 11వ వార్డ్ కౌన్సిలర్ అత్తర్ జిలాన్ భాష ప్రతిపాదించగా, తొమ్మిదవ వార్డుకు చెందిన మాసపల్లి సాయికుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్-2 గా బలపరిచారు. తదుపరి ఎన్నికల చట్టం ప్రకారం వీరి ఇరువురికి ఎవరు పోటీ రాకపోవడంతో ఏకగ్రీవంగా ఇద్దరిని ఎంపిక చేసినట్లు ప్రిషిడింగ్ ఆఫీసర్, ఆర్డీవో తిప్పే నాయక్ అధికార పూర్వకంగా ప్రకటించారు. అనంతరం ప్రీ సైడింగ్ ఆఫీసర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి లు మున్సిపల్ వైస్ చైర్మన్ లకు పుష్ప గుచ్చాలు ఇచ్చి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు అందరూ కూడా వైస్ చైర్మన్ లకు పుష్పగుచ్చాలతో పాటు శాలువాతో ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఈ వైస్ చైర్మన్ ఎంపిక కొరకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కౌన్సిలర్లు, వైఎస్‌ఆర్సిపి నాయకులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ధర్మవరం మున్సిపాలిటీ అభివృద్ధి బాటలో, ఇదివరకు చైర్మన్, వైస్ చైర్మన్ గా విధులు కొనసాగించిన వారి బాటలోనే ప్రస్తుత వైస్ చైర్మన్ కూడా నడుస్తూ, అటు ప్రజలకు సమస్యలను పరిష్కరిస్తూ, మున్సిపాలిటీకి మంచి గుర్తింపు తేవాలని తెలిపారు. ఇప్పటికే ధర్మవరం మున్సిపాలిటీకి ప్రభుత్వం ఎన్నో నిధులు ఇచ్చి,అభివృద్ధి బాటలో నడిపించేందుకు సహాయ సహకారాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించుటలో వైస్ చైర్మన్ ల యొక్క కృషి ఎంతో అవసరంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆనంద్, టిపిఓ. సాయిప్రసాద్, మున్సిపల్ ఈఈ సత్యనారాయణ, డి ఈ వన్నూరు స్వామి, కృష్ణారావు, సుధారాణి మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్లు లింగం నిర్మల, భాగ్యలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పెనుజూరు నాగరాజు, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-కదిరి : దేశం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్టీ ఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేరీ... మట్టి మేర భారత్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ దేశం కోసం శ్రమించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ పిఓ డా. వి రాజ్ మహమ్మద్,డా. హైదర్ వలి, డా శ్రీనివాసులు, డా.నరసింహచారి, డా.యాసీన్ పీర్ మహేంద్ర ట్రాక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - కొత్తచెరువు : అర్హులైన ప్రతి ఒక్కరికి ధ్రువీకరణ పత్రాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మండల స్పెషల్ ఆఫీసర్ శివ రంగ ప్రసాద్ తెలిపారు. కొత్త చెరువులోని మూడవ సచివాలయంలో జగనన్న సురక్ష గ్రామ సభను గురువారం అధికారులు,ప్రజాప్రతినిధులు నిర్వహించారు. మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను ప్రభుత్వం ఉచితంగా అందజేయడం జరుగుతుందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాలంటరీలు వారి ఇళ్ల వద్దకే వచ్చి దరఖాస్తులను స్వీకరించి సచి వాలయంలో అందజేసిన అనంతరం సర్టిఫి కెట్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నా మన్నారు.సర్టిఫికెట్లను లబ్ధి దారులకు వారు అందజేశారు. తహసిల్దార్ రామాంజ నేయరెడ్డి, ఎంపీడీవో సిద్దారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ స్వాతి, వ్యవసాయ అధికారి నటరాజు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ ఓబులేసు, మేజర్ పంచా యతీ సర్పంచ్ రాధా నాగరాజు, మండల ఉపాధ్య క్షురాలు సరళ, వైసీపీ నాయకులు వాల్మీకిశంకర్,మటన్‌శంకర్,భాస్కర బళ్లారి బాబు, పాల్గొన్నారు.

ఆలస్యమైతే అందని రేషన్ బియ్యం

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్ : వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి రేషన్ పంపిణీ అపహాస్యం పాలవుతోంది. ఆయా వీధిలో ప్రతి ఇంటివద్ద ఎండీయూ వాహనం వెళ్లి రేషన సరుకులు అందించాల్సి ఉండగా అది ఆచరణలో అమలుకావడంలేదు. వీధిలోకి వచ్చిన వాహనాన్ని ఏదో ఒక చోట నిలిపి రేషన సరుకులు అందిస్తుండడం సర్వర్లు సరిగా పనిచేయకపోవడంతో లబ్ధిదారులకు ఇక్కట్లు తప్పడంలేదు. ముఖ్యంగా వాహనం వచ్చే సమయానికి కూలీలు, పేదలు పనులకు వెళ్లాల్సి రావడంతో ప్రతినెలా రేషన కష్టాలు తప్పడంలేదంటూ వాపోతు న్నారు. కేవలం ఒకటి, రెండు రోజులు మాత్రమే సరుకులు పంపిణీ చేస్తుండడం ఆలస్యమైతే కందిపప్పు, చక్కెర అందకుండాపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రేషన దుకాణాలు 1 నుంచి 15వ తేదీ వరకు తెరచి ఉండడం వీలును బట్టి పేదలు, కూలీలు సరుకులు తెచ్చుకునేవారమని దీంతో ఎలాంటి ఇబ్బందులు కలుగలేదన్నారు. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఎండీయూ వాహనాలతోనే రేషన తిప్ప లు అధికమయ్యాయని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇంటి వద్దకే రేషన పంపిణీ చేపట్టి దీని కోసం లక్షల్లో ఖర్చు చేసి రేష న తరలించడానికి వాహనాలు, వాటిని ఆపరేట్ చేయడానికి డ్రైవర్‌ను నియమించి వాటిని పర్యవేక్షణ బాధ్యతలు వలంటీర్లతోపాటు గ్రామ రెవెన్యూ అధికారులకు అప్పగించింది. చిలమత్తూరు మండలంలో 44చౌకదుకాణులు ఉండగా 10వాహనాలు ఏర్పాటు చేశారు, అయితే మండలంలో రేషన వాహనాలు కనబడటం లేదు, అక్కడక్కడ ప్రస్తుతంపని ఒత్తిడితో ఎండీయూలు వాహనదారులు పలువురు మాత్రమే వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్నారు. చాలాచోట్ల దుకాణాల వద్ద రేషన్ పంపిణీ చేస్తూ క్యూలైట్ లో కట్టిస్తూ చోద్యం చూస్తున్నారు దీనికితోడు నెల రెండు రోజులు మాత్రమే ఉదయం లేదా సాయంత్రం ఉన్నకాడికి రేషన సరుకులు సరఫరా చేసి ఎండీయూలు ఆపేస్తున్నారు. ముందుగా పోతేగాని చక్క ర, కందిపప్పు లభిస్తాయని అత్యవసర పరిస్థితులలో లబ్ధిదారుడు అందు బాటులో లేకపోతే ఆనెల రేషన పోయినట్టేనని వాపోతున్నారు. కాగా రేషన్ కోసం లబ్ధిదారులు తెల్లవారుజాము నుండే దుకాణాల వద్ద ఎదురుచూస్తున్నారు. చిలమత్తూర్ లోని పలు రేషన్ దుకాణాలలో ఇదే తంతు జరుగుతున్నది, త్వరగా రేషన్ తీసుకుని తమతమ పనులకు వెళ్లడానికి వీలుగా లబ్ధిదారులు రేషన్ దుకాణాల వద్దకు వచ్చి క్యూలైనలో బారులుతీరారు. అయితే సర్వర్ సమస్య ఉందంటూ రెండు రేషన కార్డులకు మాత్రమే రేషన బియ్యం ఇచ్చిన కాలాలు కూడా లేకపోలేదు. కొంతమంది క్యూలైనలో వేచి ఉండి కూలీ పనులు వేళ్లే సమయం కావ స్తుండడంతో అక్కడ నుంచి రేషన్ తీసుకోకుండానే వెళ్ళిపోతుంటారు.

ఇంటింటికి వెళ్లి రేషన్ సరుకులు అందించాలి : ప్రతి ఇంటికి ఎండీయూ వాహనం వెళ్లి రేషన్ సరుకులు అందివ్వాలని తహసీల్దార్ నాగరాజు పేర్కొన్నారు. పంపణీలో తప్పని పరేషనపై 'విశాలాంధ్ర' తహసీల్దార్‌ను వివరణ కోరగా ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని డోర్ డెలివరీ చేయాలని పథకంలో పేర్కొం దన్నారు. ఒకే చోట రేషన వాహనం ఆపి బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎండీయూలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

జ్వరాలపై ప్రజలు అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో జ్వరాలపై ప్రజలకు అవగాహన ఉండాలని మండల వైద్యాధికారి పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు పోతుకుంట గ్రామంలో పర్యటిస్తూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం మలేరియా, డెంగ్యూ,ఇతర రకాలైన జ్వరాలను గూర్చి అవగాహన కల్పించారు. తదుపరి జ్వరంతో బాధపడు వారికి రక్తపూతలు సేకరించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు నాటువైద్యం, సొంత వైద్యం చేసుకుంటే ప్రాణాలకే ముప్పు అని తెలిపారు.సర్పంచ్ అంగజాల నాగవేణి, డిప్యూటీ డిఎంహెచ్వో ఇన్చార్జ్ డాక్టర్ చెన్నారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు, ఏఎన్ఎం. శ్యామల, ఎంఎల్ హెచ్ పి. గౌతమి, ఆశా కార్యకర్తలు ఆదినారాయణమ్మ, లక్ష్మీనరసమ్మ, భానుబి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన పశుగ్రాసంతోనే అధిక పాల దిగుబడి

విశాలాంధ్ర-ధర్మవరం : నాణ్యమైన పశుగ్రాసముతోనే అధిక పాల దిగుబడి వస్తుందని డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్. బి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పశుగ్రాస వారోత్సవాల్లోను చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసి, పశుగ్రాసాల ప్రాముఖ్యతను వారు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ నాగానందారెడ్డి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని రైతులకు పశుగ్రాసాల ప్రాముఖ్యత గూర్చి అవగాహన కల్పించారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతిపాడి రైతు తనకున్న పొలములో కనీసం 10 సెంటర్లో పశుగ్రాసం వేసుకోవాలని తెలిపారు. ప్రతి పాడి పశువుకు కనీసం 30 కేజీలు మేలు జాతి పశుగ్రాసం అందించాలన్నారు. తద్వారా పాడి రైతుకు దానా వినియోగము తగ్గి, లాభం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనివలన పాడి పశువులు ఆరోగ్యంగా ఉండి అధిక పాలును ఇచ్చును అని తెలిపారు. 75 శాతం సబ్సిడీతో విత్తనాల ను, రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. తదనంతరం పశుగ్రాసములను, వివిధ గడ్డి రకాల పశుగాస విత్తనాలను ప్రదర్శించారు. డాక్టర్ వీరభద్రయ్య-సహాయ సంచాలకులు, స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ శేఖర్ ముదిగుబ్బ డాక్టర్ రామేశ్వంరావు పాల్గొని పశుగ్రాసాల ప్రాముఖ్యతను గూర్చి తెలిపారు. అంతకాకుండా సాగు విధానం గూర్చి రైతులకు గొర్రెల కాపరులకు విశదీకరించారు.గ్రామఆవరణంలో ఉన్న పశుగ్రాస క్షేత్రాలను సందర్శించి రైతులకు తగు వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. ధర్మవరం మండలం పశుసంవర్ధక సహాయకులు గోపాల మిత్రులు పాల్గొన్నారు.

జింకా చలపతిని పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం : ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి ఇటీవల అనారోగ్యంకు గురై, తిరుపతిలోని కిమ్స్ ఆస్పత్రిలో వైద్య చికిత్సలను అందుకొని, ధర్మ వరం పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు. కాటమయ్య ,నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు మహదేవ్,కుళ్లాయప్పలు పరామర్శించారు. ఈ సందర్భంగా జింకా చలపతి యొక్క ఆరోగ్య విషయాలను తెలుసుకొని, ఆరోగ్యాన్ని పూర్తిగా కాపాడుకోవాలని వారు తెలిపారు. గత కొన్ని రోజుల కిందట ధర్మవరం పట్టణంలో చేనేత పరిశ్రమ కుంటుపడడంతో, నిరంతర పోరాటాలు సలిపి, చేనేత కార్మికులను ఏక దాటిగా నడిపిస్తూ, ప్రభుత్వ అధికారులలో చలనం తీసుకొచ్చారు. సమస్య పరిష్కారం అయ్యే దిశలో జింక చలపతి అనారోగ్యానికి గురి కావడం బాధాకరమని వారు తెలిపారు.ఏది ఏమైనా జింకా చలపతికి పార్టీపరంగా తమ అండదండలను కల్పిస్తామని తెలిపారు.

ద్విచక్ర వాహనం దగ్ధం

విశాలాంధ్ర-అమడగూరు : మండల పరిధిలోని తనకంటివారి పల్లికి గ్రామానికి చెందిన ధనుంజయ్ కుటుంబ కలహాల నేపథ్యంలో తన తన అల్లుడైన ధర్మవరం పట్టణానికి చెందిన చిగిచేర్ల సూర్యనారాయణ యొక్క మోటార్ సైకిల్ పై పెద్ద బండరాయి వేసి మోటార్ సైకిల్ ని పక్కకు లాక్కొని వెళ్లి నిప్పు అంటించి పూర్తిగా దగ్ధం చేయడం జరిగిందని యస్. ఐ. వెంకట నారాయణ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరుగుతోందన్నారు.

జగనన్న సురక్ష పథకం లబ్ధిదారులకు ఒక వరం

విశాలాంధ్ర-లేపాక్షి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన జగనన్న సురక్షా కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్సీపీ సమన్వయకర్త టిఎన్.దీపికా పేర్కొన్నారు. గురువారం ఉదయం మండలంలోని కల్లూరు గ్రామ సచివాలయం ఆవరణంలో జగనన్న సురక్షా కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సమన్వయకర్త మాట్లాడుతు వివిధ సంక్షేమ పథకాలు లబ్ధిపొందడానికి వివిధ రకాల ధృవీకరణ పత్రాలు అవసరమని తెలిపారు. గతంలో ఈ ధృవీకరణ పత్రాలు పొందడానికి మండల కార్యాలయాల చుట్టు తిరిగి. ఇబ్బందులు పడేవారని, ఈ ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు పడకుండా ఇంటి వద్దకే 11రకాల సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎవైనా సమస్యలు వుంటే వలంటీర్లు, సచివాలయ సిబ్బంది దృష్టికి తీసికెళ్లితే వారు స్పందించి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. అనంతరం ప్రజలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.మాజీ ఎమ్మెల్యే అబ్దులనీ, జెడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపిలు అంజనరెడ్డి, నీలావతి, గ్రామ సర్పంచ్లు వసుంధర, రత్నమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, మండల కన్వీనర్ నారాయణస్వామి, ఎంపిడిఒ, నరసింహ నాయుడు, తహసిల్దార్ బాబు నాయకులు పాల్గొన్నారు.

గోరంట్ల : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని,మరోవైపు జగనన్న సురక్ష కార్యక్రమంలోఅర్హులై ఉండిన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడ దన్నదే జగనన్న సురక్ష కార్యక్ర మానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే శంకర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శివాల యం కాలనీలో రెండూ,మూడు సచివాలయాలకు సంబంధించిన "జగనన్న సురక్ష పథకం ఉచిత సేవలు " అనే కార్యక్రమం గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజనాగేనాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్‌ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ వైఎస్‌ఆర్సిపి నాయకులు జడ్పిటిసి పాలే జయరాం నాయక్, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి,ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, మండల కోఆప్షన్ జబ్బర్,కన్వీనర్ లక్ష్మీనరసప్ప,సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి,వార్డ్ మెంబర్ కోట్లో రంగారెడ్డి తదితర వైయస్సార్సీపీ నాయకులతో కలిసి హాజరయ్యారు.స్థానిక వైఎస్‌ఆర్సిపి ప్రజాప్రతినిధులు ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి పూలమాలలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. వైస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు జగనన్న సంక్షేమ పథకాల సేవలను కొనియాడారు.ఎమ్మెల్యే శంకర్నారాయణ మాట్లాడుతూ... .పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాల ద్వారా ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేస్తూ ప్రజలకు జగన్ మాట ఇచ్చారంటే మడమ తిప్పకుండ వాటిని అమలు చేయడమే ధ్యేయంగా పాటు పడుతున్నాడని, ఇప్పటికే నూటికి 95 శాతం అమలుచేసి చూపించిన ఘనత జగనన్నకి దక్కిందని, ఇంతటితోనే ఆగకుండా, ఇంకా ఎవరైనా అర్హులైన పేదలు ఉంటే అలాంటి వారిని గుర్తించేందుకే జగనన్న మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టి జగనన్న పథకం ద్వారా మరో అదనంగా వివిధ రకాలైన 11 ప్రభుత్వ సేవలను ఉచితంగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందరికీ అందజేస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమేనని,ప్రభుత్వం ప్రజలకు అవసరమైన క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, అడంగల్, పెన్షన్, రేషన్ కార్డు, వితంతువు, కుటుంబ సభ్యుల పేర్లు విభజన తదితర ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా ఉచితంగా సులభతరంగా ఈ కార్యక్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందని, ఇంతకు మునుపు ఏదైనా. సర్టిఫికెట్లు కావాలంటే సచివాలయాలు, తసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే వారిని ప్రస్తుతం సచివాలయ వాలంటీర్ల ఇళ్ల వద్దకే వచ్చి సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయడం జరుగుతున్నదని, దరఖాస్తు దారులకు కొన్ని గంటల వ్యవధిలోనే ప్రత్యేక క్యాంపుల ద్వారా గ్రామంలో 11రకాల ప్రభుత్వ సేవలు అందజేయడం జరుగుతుందని, ఏదైనాసర్టిఫికె ట్లు కావాలంటే తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే వారిని ప్రస్తుతం సచివాలయ వాలంటీర్ల ఇళ్ల వద్దకే వచ్చి సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయడం జరుగుతున్నదని ఎమ్మెల్యే శంకర్ నాయక్ తెలిపారు. తదనంతరం అర్హులై మిగిలిపోయిన కుటుంబాలకు సంబంధించి వివిధ రకాల సర్టిఫికెట్లను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు.మండల సర్పంచులు, ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, పంచా యతీ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

హిందూపురం : పట్టణంలోని,7,24,25,26,27,29,30,31 సచివాలయాలలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.చైర్ పర్సన్ మాట్లాడుతూ, వ్యయ ప్రయాసలు అవసరం లేదు. పని ఏదైనా ప్రభుత్వ అధికారులే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మీ వద్దకి వస్తుందని, మీ సమస్యకి సంబంధించిన వివరాల్ని వాలంటీర్లు, గృహ సారథులకి ఇచ్చినచో, రోజుల వ్యవధిలో మీ సమస్యని అధికారులు పరిష్కరిస్తారని మునిసిపల్ చైర్ పర్సన్ డీయన్. ఇంద్రజ తెల్పారు. వైస్ చైర్మన్లు బాలరామిరెడ్డి, జబీవుల్లా, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు నాగేంద్రమ్మ, చిన్నమ్మ,రోషన్ అలీ, నాగేంద్ర బాబు, షఫీ, జేసీ యస్, కన్వీనర్లు, శివశంకర్ రెడ్డి, నౌషాద్ ఖాన్, కో ఆప్ష న్ మేంబర్, రహమాత్ 25వ ఇంచార్జ్ కార్తీక్, నాయకులు శ్రీరాములు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు,సచివాలయంకన్వీనర్లు,గృహసారథులు, పాల్గొన్నారు.

చిలమత్తూరు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ పురుషోత్తం రెడ్డి హాజరయ్యారు. మరసల్లపల్లిలో పంచాయతీలో కార్యక్రమం సర్పంచ్ లక్ష్మీనరసమ్మ అధ్యక్షతన జరిగింది.ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా 11సేవ లను ప్రజలకు అందిస్తుందన్నారు. ఇవన్నీటిని ప్రజలు ఉపయోగించుకొని లబ్ధి పొందాలన్నారు. జగనన్న సురక్షిత అనే కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేసే కార్యక్రమం అని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్క రించే విధంగా అధికారులు చేపట్టారు. శాఖ అధికారులు హాజరై సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని అధికారులను కోరారు. మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాన్ని ప్రతి లబ్ధిదారునికి చేకూర్చేలా చూడాలన్నారు. అర్హులకి పథకాలు చేర్చి వారికి అవగాహన కల్పించాలన్నారు. జడ్పిటిసి అనూష, ఎంపీడీవో రామ్ కుమార్, తహసిల్దార్ నాగరాజ్, కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, సర్పంచ్ జయశంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ భయవ, మరసల్లపల్లి కులశేఖర్, అమర్నాథ్ రెడ్డి, ఎంపీటీసీలు, అధికారులు, ఉద్యోగులు, వాలంటీర్లు హాజరయ్యారు.